## కిట్స్‌లో జూన్ 9 నుంచి బ్యాడ్మింటన్ టోర్నమెంట్

హసన్‌పర్తి, మే 15 : బాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ(బ్యాట్) అను బంధ వరంగల్ జిల్లా బాడ్మింటన్ అసోసియేషన్( డబ్ల్యూడీబీఏ) ఆధ్వర్యంలో జూన్ 9 నుంచి 11 వరకు మూడు రోజుల పాటు ఎర్రగట్టు గుట్ట సమీపంలోని కిట్స్ కళాశాలలో బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు డబ్ల్యూడీబీఏ అధ్యక్షుడు రమేశ్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ పింగిళి రమేశ్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు 844059988, 9848027755 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

హనుమకొండ చౌరస్తా, మే 15 : ఈ విద్యాసంవత్సరానికిగాను హనుమకొండ జిల్లాలోని కార్పొరేట్ ఇంటర్ కాలేజీల్లో ప్రవేశం పొందేందుకు ప్రభుత్వ పాఠశాలలో చదివి, 10వ తరగతిలో 7.0 జీపీఏ ఆపై ఫలితాలు సాధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ, వికలాంగ విద్యార్థుల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు కోరుతున్నట్లు హనుమకొండ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఏ శ్రీలత తెలిపారు. కుల, ఆదాయం, ఎస్ఎస్‌సీ మార్కుల మెమో, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు తదితర ధ్రువీకరణ పత్రాలతో ఈనెల 31లోగా www.telanganaepass.cgg.gov.in లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## పొదుపు సంఘం అధ్యక్షుడిగా తిరుపతిరెడ్డి



ఎల్కతుర్తి, మే 15 : పెంచికల్‌పేట పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడిగా యాళ్ల తిరుపతిరెడ్డి ఎన్నికయ్యారు. గురువారం సంఘం 23వ వార్షిక నివేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా లావాదేవీలను గణకుడు ఎడవెల్లి రమణారెడ్డి వినిపించారు. సంఘంలో నాలుగు డైరెక్టర్ స్థానాలకు నిర్వహించిన ఎన్నికల్లో కాళ్ల శ్రీనివాస్, సామల లింగారెడ్డి, అన్నాడి క్రాంతిరెడ్డి, దాసరి లక్ష్మీనారాయణ ఎన్నికయ్యారు. అనంతరం యాళ్ల తిరుపతిరెడ్డిని అధ్యక్షుడిగా, దాసరి ప్రభాకర్‌ను ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. సమితి అధ్యక్షుడు బచ్చు శ్రీనివాస్, గణకుడు హింగె రాజు, సంఘ డైరెక్టర్లు సామల జయపాల్‌రెడ్డి, దుగ్యాని సదానందం, దాసరి భిక్షపతి, రామిడి కుమారస్వామి, అల్లాడి రాజిరెడ్డి, మామిడి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## లేబర్ కార్డు కలిగి ఉండాలి

కాజీపేట, మే 15: ప్రతి కార్మికుడుతప్పకుండా లేబర్ కార్డు కలిగి ఉండాలని షెడ్యూల్ కులాల హక్కుల అభివృద్ధి సమితి కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు యమడాల హనుకాంత్ సూచించారు. కాజీపేట రైల్వే ఈఎల్ఎస్ పార్కులో గురువారం సాయంత్రం సమితి ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో చందు, సులోచన, సంధ్య, ప్రమీల, స్వప్న, స్రవంతి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE

★Property for sale at Kishanpura near Chaitanya Degree College Hanamkonda, Warangal Urban Ground floor 2 BHK and 1 BHK with 2200 sq.ft, First & Second floor Slab laid 2200 sq.ft Each floor and Pent house 1030 sq.ft Slab laid Total square feets 7630. Per Sft. 4000/- negotiable Please Contact +91-7382963363. Location : 18°00'45.6"N 79°33'41.0" E (270 yards) STRICTLY NO BROKERS SERIOUS ENQUIRIES ONLY.

NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

# ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేసుకోవాలి

- నిర్మాణానికి మహిళా సంఘాల ద్వారా రుణాలు
- జిల్లాలో 80వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- కలెక్టర్ పీ ప్రావీణ్య
- వీరనారాయణపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన



ఎల్కతుర్తి : ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

ఎల్కతుర్తి, మే 15 : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మొదటి దశ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని కలెక్టర్ పీ ప్రావీణ్య సూచించారు. గురువారం ఇందిరమ్మ ఇండ్ల మోడల్ గ్రామమైన మండలంలోని వీరనారాయణపూర్‌ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధిదారులతో ఆమె మాట్లాడారు. నిర్మాణాలను ఎప్పటి వరకు పూర్తి చేస్తారని? ఇప్పటి వరకు ఖర్చు ఎంత అయిందనే తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా ఇంటి నిర్మాణాలు పూర్తయ్యేలా చూసుకోవాలన్నారు. వీరనారాయణపూర్ గ్రామానికి మొదటి విడుత 95 ఇండ్లు మంజూరు కాగా, 35మంది ఇండ్ల నిర్మాణానికి మార్కింగ్ చేసుకొని పనులు మొదలు పెట్టినట్లు తెలిపారు. బేస్‌మెంట్ లెవల్ పూర్తి చేసి, ఆన్‌లైన్ అయిన వారికి మొదటి విడుత డబ్బులు కూడా చెల్లించినట్లు పేర్కొన్నారు. ఇండ్ల నిర్మాణానికి డబ్బులు లేని లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇప్పించేందుకు ప్రయత్నిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. వచ్చే నెల మొదటి, రెండో వారంలో వర్షాలు ప్రారంభమయ్యే అవకాశముందని, అందుకే లబ్ధిదారులు నిర్మాణ పనులు త్వరగా మొదలు పెట్టాలని కోరారు. ఇతర గ్రామాల్లో సైతం లబ్ధిదారుల ఎంపిక పూర్తయిందని, మంత్రి సమక్షంలో ఇండ్ల నిర్మాణాలను చేపడుతామని తెలిపారు. అనంతరం ఎల్కతుర్తిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి, ధాన్యం కొనుగోళ్లపై ఆరా తీశారు. ధాన్యం కొనుగోళ్లు చివరి దశకు చేరుకున్నాయని, ఇప్పటి వరకు దాదాపుగా 80వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, వీటికి సంబంధించి రైతుల ఖాతాల్లో రూ.150 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. మిగతా ధాన్యాన్ని రెండు వారాల్లో కొనుగోలు చేసి, రైతులకు డబ్బులు చెల్లిస్తామని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మేన శ్రీను, పౌరసరఫరాల శాఖ అధికారి కొమురయ్య, సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ డీఈ సిద్ధార్థనాయక్, ఎంపీడీవో విజయ్‌కుమార్, ఏపీఎం రవీందర్ పాల్గొన్నారు.

### యూపీఎస్సీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

హనుమకొండ : జిల్లాలో ఈ నెల 25న నిర్వహించనున్న యూపీఎస్సీ సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ - 2025 నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ పీ ప్రావీణ్య ఆదేశించారు. హనుమకొండ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పరీక్ష నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. అనంతరం కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ యూపీఎస్సీ సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు జిల్లా పరిధిలో 10 కేంద్రాలను కేటాయించినట్లు తెలిపారు. ఈ పరీక్షకు 4,141 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని తెలిపారు. ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు రెండో సెషన్ ఉంటుందన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు 30 నిమిషాల ముందుగానే చేరుకోవాలని సూచించారు. ఉదయం పరీక్షకు 9 గంటల తర్వాత, మధ్యాహ్నం పరీక్షకు 2 గంటల తర్వాత కేంద్రంలోకి అనుమతించరని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఉదయం 6 నుంచి పరీక్ష పూర్తయ్యే వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌వో వైవీ గణేశ్, హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి, డీఈవో వాసంతి, టీజీ ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్‌రావు, తహసీల్దార్లు, పరీక్షా కేంద్రాల సూపర్‌వైజర్లు, అధికారులు పాల్గొన్నారు.

### శిక్షణ సామర్థ్యాన్ని పెంచుతుంది

హనుమకొండ చౌరస్తా : శిక్షణలు ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంచుతాయని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. హనుమకొండ జిల్లాలో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణను ఆమె సందర్శించి, వారితో ముచ్చటించారు. శిక్షణ ఎలా ఉంది..? ఇంకా ఏమైనా నూతన పద్ధతులు, శిక్షణ అవసరముందా అని తెలుసుకున్నారు. ఉపాధ్యాయులందరూ అధునాతన బోధన పద్ధతులు నేర్చుకోవాలన్నారు. మూడు రోజులుగా స్కిల్ స్టార్‌కు ఇంటర్నేషనల్ పాఠశాలలో సుమారు 470 మంది గణితం, ఆంగ్లం, సాంఘిక శాస్త్రం, ఉర్దూ ఉపాధ్యాయులు, ప్రత్యేక ఉపాధ్యాయులు, మండలస్థాయి రిసోర్స్‌పర్సర్లకు శిక్షణ ఇస్తున్నారు. కార్యక్రమంలో డీఈవో వాసంతి, గుణాత్మక విద్య సమన్వయకులు ఏ శ్రీనివాస్, సమ్మిళిత విద్య కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్‌రెడ్డి, సెంటర్ ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాన్ని నిలబెట్టారు

'నమస్తే' కథనానికి స్పందన



స్తంభాన్ని సరిచేసిన విద్యుత్ అధికారులు

శాయంపేట, మే 15 : ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని అధికారులు సరిచేశారు. మండలంలోని జోగంపల్లికి వెళ్లే దారిలో ప్రధాన లైన్ విద్యుత్ స్తంభం వంగిపోయి ప్రమాదకరంగా మారింది. ఈ క్రమంలో 'ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం' శీర్షికన నమస్తే తెలంగాణ పత్రికలో కథనం ప్రచురితమైంది. దీనికి మండల విద్యుత్ శాఖ ఏఈ చందులాల్ స్పందించారు. ప్రధాన లైన్ కావడం, వ్యవసాయ పొలాలు ఉండడంతో వంగిపోయిన స్తంభాన్ని నిలబెట్టారు. మళ్లీ ఒరిగిపోకుండా మరో రెండు స్తంభాలను సపోర్టుగా పెట్టారు. గాలివానలతో స్తంభాలు పడిపోతున్న నేపథ్యంలో ఒరిగిన స్తంభాలను సరిచేయించినట్లు ఏఈ తెలిపారు.

## రైలు నుంచి పడి యువకుడి మృతి

కమలాపూర్, మే 16 : మండలంలోని ఉప్పల్ రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని రైలు నుంచి పడి యువకుడు మృతిచెందాడు. కాజీపేట రైల్వే హెడ్ కానిస్టేబుల్ కే వెంకట్‌రెడ్డి కథనం ప్రకారం.. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని బాలకోట్ జిల్లా బోరి గ్రామానికి చెందిన మర్స్‌కోల్ శివిల్ (30) ఉప్పల్ రైల్వే గేటు సమీపంలో బుధవారం రైలు నుంచి జారి పడి, కరెంటు పోల్‌కు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అతడి వద్ద వరంగల్ టూ నాగపూర్‌కి జనరల్ టికెట్ ఉంది. అతడు మేస్త్రీ పని చేస్తున్నాడని, భార్య, కూతురు ఉన్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి వరంగల్ ఎంజీఎం దవాఖానలో మృతదేహాన్ని భద్రపరిచినట్లు తెలిపారు. వివరాలకు 8712658609 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 23 మందికి జరిమానా

సుబేదారి, మే 15 : హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 23 మంది కి రూ.20,300 జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జీ సీతారెడ్డి తెలిపారు.

## గుట్కా ప్యాకెట్ల పట్టివేత




షాపులో గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్న టాస్క్‌ఫోర్స్ సిబ్బంది

సుబేదారి, మే 15 : హనుమకొండ పోలీసు స్టేషన్ పరిధి గుడిబండల్‌లోని బింగి రమేశ్ కిరాణం షాపులో టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం దాడులు చేసి, రూ.1.67లక్షల విలువ చేసే గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. పక్కా సమాచారంతో షాపులో తనిఖీలు చేయగా గుట్కా ప్యాకెట్లు పట్టుబడినట్లు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎం రంజిత్‌కుమార్ తెలిపారు.

## తొమ్మిది మంది పేకాటరాయుళ్ల అరెస్ట్

సుబేదారి, మే 15 : సుబేదారి పోలీసు స్టేషన్ పరిధిలోని హంటర్‌రోడ్డు లోటస్ రెసిడెన్సీలో బుధవారం పేకాడుతున్న తొమ్మిది మందిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకొని, వారి నుంచి రూ.34,900, తొమ్మిది సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులకు పట్టుబడిన వారిలో వరంగల్ జిల్లా నెక్కొండకు చెందిన సోమ సతీశ్, రంగశాయిపేటకు చెందిన ఈడిశెట్టి ఆనందం, కాంట్రాక్టర్ కుడిపాక సురేందర్, ఖిలా వరంగల్‌కు చెందిన బంగారి శ్రీనివాస్, నెక్కొండకు చెందిన గుంటుపల్లి శ్రీకాంత్, రంగశాయిపేటకు చెందిన అన్నమనేని రవీందర్, నెక్కొండ రెడ్లవాడకు చెందిన ఆవుల చంద్రయ్య, నెక్కొండకు చెందిన వెన్న శ్రీనివాస్, హనుమకొండకు చెందిన లింగాల వాసు ఉన్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఏ మధుసూదన్ తెలిపారు.

## ఫర్టిలైజర్ షాపుల తనిఖీ



ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేస్తున్న ఏడీఏ రాజ్‌కుమార్, ఏవో అనురాధ

హసన్‌పర్తి, మే 15 : మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను హనుమకొండ డివిజన్ ఏడీఏ రాజ్‌కుమార్, మండల వ్యవసాయ అధికారి (ఏవో) అనురాధతో కలిసి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం షాపుల్లోని స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో రైతులకు ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలని, ఎరువులు ఎమ్మార్పీకే విక్రయించాలని, తప్పని సరిగా రసీదు ఇవ్వాలని డీలర్లకు సూచించారు. లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నేర పరిశోధనలో ఫింగర్ ప్రింట్ విభాగం కీలకం

పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్



అధునాతన పరికరాలను సిబ్బందికి అందజేస్తున్న సీపీ

సుబేదారి, మే 15 : నేరస్తులను పట్టుకోవడంతోపాటు నేర పరిశోధనలో ఫింగర్ ప్రింట్ విభాగం కీలకమని పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ అన్నారు. రాష్ట్ర పోలీసు శాఖ వరంగల్ పోలీసు కమిషనరేట్ ఫింగర్ ప్రింట్ విభాగానికి మంజూరు చేసిన అధునాతన పరికరాలను బుధవారం హనుమకొండలోని సీపీ కార్యాలయంలో అధికారులకు సీపీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా తెలంగాణ ఫింగర్ ప్రింట్ విభాగం నూతనంగా ఆటోమేటెడ్ మల్టీ మాడల్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టం టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. ఈ టెక్నాలజీతో నేరాలకు పాల్పడిన వారి వేలి ముద్రలతో పాటు, కనురెప్పలు, ముఖం, పాదముద్రలను సేకరించిన తర్వాత సులువుగా నిందితులను పట్టుకోవచ్చన్నారు. నూతన టెక్నాలజీ పరికరాలను తొలుతగా కమిషనరేట్ పరిధిలోని తొమ్మిది పోలీస్‌స్టేషన్లకు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫింగర్ ప్రింట్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, శ్రీధర్, రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## సమన్వయంతో పూడికతీత పనులు పూర్తి చేయాలి

మేయర్ గుండు సుధారాణి



బల్దియా అధికారులతో మాట్లాడుతున్న మేయర్ సుధారాణి

వరంగల్, మే 15 : నాలాల పూడికతీత పనులు అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని మేయర్ గుండు సుధారాణి ఆదేశించారు. గురువారం కార్పొరేషన్ కార్యాలయంలో పూడికతీత పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ముంపు నివారణలో భాగంగా చేపట్టిన నాలాల పూడికతీత పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. 66 డివిజన్లలో సుమారు 350 అంతర్గత డ్రైన్‌లలో పూడికతీత చేపట్టాలన్నారు. పూడికతీసిన మట్టిని ఎప్పటికప్పుడు తరలించాలన్నారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో ఇంజినీరింగ్ అధికారులను సమన్వయం చేసుకుని ప్రధాన నాలాల్లో యంత్రాలతో పూడితతీత చేపట్టాలన్నారు. లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, ఇన్‌చార్జి సిటీప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, ఏసీపీ రజిత, టీపీఎస్ ఇర్షాద్, శానిటరీ సూపర్‌వైజర్ నరేందర్ పాల్గొన్నారు.

### అనధికార లే అవుట్‌లు లేకుండా చూడాలి

నగరంలో అనధికార లే అవుట్లు వెలియకుండా బల్దియా అధికారులు చర్యలు చేపట్టాలని మేయర్ గుండు సుధారాణి అన్నారు. ప్రధాన కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఈ నెల 31 వరకు ఇచ్చిన ఎల్ఆర్ఎస్ గడువు పెంపు అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు 30,500 దరఖాస్తుల ద్వారా రూ.130.50 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. రుసుము చెల్లించిన వారికి ప్రొసీడింగ్‌లు అందజేయాలన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఏసీపీలు రజిత, ఖలీల్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూం ఇండ్లను పంపిణీ చేయాలి

కమలాపూర్, మే 15 : మండలంలో గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆదరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం కమలాపూర్ కమ్యూనిటీహాల్‌లో సీపీఐ రెండో మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పి అనేక ఆంక్షలు పెడుతోందన్నారు. గత ప్రభుత్వంలో నిర్మించి పంపిణీకి సిద్ధంగా ఉన్న సుమారు 3వేల ఇండ్లు పేదలకు ఇవ్వాలన్నారు. లేకపోతే ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి నకిర్త ఒదెలు, సహాయ కార్యదర్శి మహేందర్, కోశాధికారి జక్కు రాజుగౌడ్, సభ్యులు వంశీ, బాలు, లక్ష్మి, జయప్రద, లచ్చయ్య, సంపత్, మహేశ్ పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీమత్స్యగిరిస్వామి బ్రహ్మోత్సవాలు



నాగవెల్లి జరిపిస్తున్న అర్చకులు

శాయంపేట, మే 15 : శాయంపేటలోని శ్రీమత్స్యగిరిస్వామి అధ్యయన తిరుకల్యాణోత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా నాగవల్లి కార్యక్రమాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. స్వామివారికి పుష్ప యాగాన్ని అర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి, వీరవల్లి వేణుగోపాలాచార్యులు నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ప్రతిష్ఠించి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం ఆలయ చైర్మన్ సామల భిక్షపతి పండిత సన్మానం చేసి, బ్రహ్మోత్సవాలు ముగిశాయని తెలిపారు. కార్యక్రమంలో జిన్నా ప్రతాప్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డి, గట్ల భగవాన్‌రెడ్డి, శివరామకృష్ణారెడ్డి, మనీశ్‌రెడ్డి, కందగట్ల కోటేశ్వర్, సామల రవీందర్, కుసుమ శరత్‌బాబు, దిండిగాల వంశీ, కాంబత్తుల ప్రకాశ్, భాసాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి ఉచిత శిక్షణ శిబిరాలు

వేలేరు, మే 15 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ నెల ఒకటి నుంచి నిర్వహించిన సమ్మర్ ఉచిత శిక్షణ శిబిరం గురువారంతో ముగిసినట్లు మండల విద్యాశాఖాధికారి చంద్రమౌళి తెలిపారు. హెచ్‌ఎం జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో విద్యార్థులకు డ్రాయింగ్, ఇండోర్ గేమ్స్, డ్యాన్స్, కర్సీవ్ రైటింగ్, పాటలు పాడడంపై శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. అనంతరం వారికి పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ హెచ్ కొమి, ఎస్సై అజ్మీరా సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

### కొత్తకొండలో..

భీమదేవరపల్లి : మండలంలోని కొత్తకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల వేసవి శిక్షణ శిబిరం ముగిసింది. ఈ సందర్భంగా ఎంఈవో సునీతారాణి మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ఓ మౌజియా యునైటెడ్ యంగ్ స్టార్స్ అసోసియేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులకు ధ్రువీకరణ పత్రా లు అందజేశారు. సంస్థ కోర్ టీమ్ సభ్యులు హుస్సేన్ భాషా, వంశీ, సుష్మా, ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీకాంత్, శ్రీనివాస్, సిసింద్రి పాల్గొన్నారు.




భీమదేవరపల్లి : ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎంఈవో సునీతారాణి, నిర్వాహకులు




వేలేరు : శిబిరం ముగింపు పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న వేలేరు ఎస్సై సురేశ్, తహసీల్దార్ కొమి



చల్లా ధర్మారెడ్డిని ఆహ్వానిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

## సైలానీబాబా ఉర్సుకు ఆహ్వానం

దామెర, మే 15 : మండలంలోని ఓగులాపురం సైలానీబాబా దర్గాలో ఈ నెల 21, 22 తేదీల్లో జరిగే ఉర్సులో పాల్గొనాలని కోరుతూ గురువారం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని హనుమకొండలోని ఆయన నివాసంలో నిర్వహణ కమిటీ సభ్యులు కలిసి, ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో అమీర్‌బాబా, అహ్మద్‌బాబా, షేక్‌మోయిన్ తదితరులు పాల్గొన్నారు.

## యథాతథంగా కేయూ పీజీ పరీక్షలు

హనుమకొండ చౌరస్తా, మే 15 : కాకతీయ విశ్వవిద్యాలయం పీజీ (ప్రొఫెషనల్ అండ్ నాన్ ప్రొఫెషనల్) నాలుగో సెమిస్టర్ పరీక్షలు ముందుగా ప్రకటించిన విధంగా యథాతథంగా నిర్వహించనున్నట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్, అడిషనల్ కంట్రోలర్లు బీఎస్ఎల్ సౌజన్య, అసిం ఇక్బాల్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. అలాగే, ఈ నెల 17 నుంచి ఎంబీఏ నాలుగో సెమిస్టర్, 21 నుంచి ఎంసీఏ, 20నుంచి పీజీ పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ చూడొచ్చని వారు తెలిపారు.

## కేయూ ఫార్మసీ కాలేజీ ప్రిన్సిపాల్, హెడ్‌గా కృష్ణవేణి



హనుమకొండ చౌరస్తా, మే 15: కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల నూతన ప్రిన్సిపాల్ అండ్ హెడ్‌గా ప్రొఫెసర్ జే కృష్ణవేణిని రెండేళ్ల కాలానికి నియమిస్తూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత ప్రిన్సిపాల్ ఎన్ ప్రసాద్ నుంచి ఆమె బాధ్యతలు స్వీకరించనున్నారు. కాగా, కృష్ణవేణి నేతృత్వంలో నలుగురు పరిశోధకులు పీహెచ్‌డీ పూర్తిచేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా, వసతి గృహ సంయుక్త సంచాలకులుగా, పాఠ్యప్రణాళికా అధ్యక్షురాలిగా ఆమె పనిచేశారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు. అలాగే, కేయూ ఆరోగ్య కేంద్రం మెంబర్ ఇన్‌చార్జిగా ఎన్ ప్రసాద్‌ను నియమిస్తూ రిజిస్ట్రార్ వల్లూరి రాంచంద్రం ఉత్తర్వులు జారీ చేశారు.



డాక్టర్లకు ఉత్తర్వులు అందజేస్తున్న వీసీ, రిజిస్ట్రార్

## కేయూ ఆరోగ్య కేంద్రానికి నూతన డాక్టర్లు

హనుమకొండ చౌరస్తా, మే 15 : కాకతీయ విశ్వవిద్యాలయ ఆరోగ్య కేంద్రానికి ఇద్దరు డాక్టర్లను నూతనంగా నియమిస్తూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం ఉత్తర్వులు జారీ చేశారు. వీరిలో డాక్టర్ దరిగె అభినవ్‌కుమార్ మేల్ మెడికల్ ఆఫీసర్‌గా, డాక్టర్ లునావత్ అనూషను ఫిమేల్ మెడికల్ ఆఫీసర్‌గా ఫుల్‌టైం ఒప్పంద ప్రాతిపదికన నియమించినట్లు ఆయన పేర్కొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, మే 15 : హనుమకొండ టౌన్ పరిధిలో పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్ ఆపరేషన్ డీఈ జీ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అభివృద్ధి పనుల్లో భాగంగా శుక్రవారం కేయూ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు కుడా కాలనీ, వాజ్‌పేయి కాలనీ, వికాస్‌నగర్, ప్రెసిడెన్సీ స్కూల్, శ్రీకృష్ణకాలనీ, అలాగే, ఉదయం 9 నుంచి 10 గంటల వరకు నయీంనగర్, రంగ్‌బార్, రాజాజీనగర్, వడేపల్లి సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 8 నుంచి 10 గంటల వరకు పరిమళకాలనీ, సప్తగిరి కాలనీ, ఆర్టీసీ కాలనీ, పూరిగుట్ట, పోలీస్ కాలనీ, నక్కలగుట్ట సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 8 నుంచి 10 గంటల వరకు నక్కలగుట్ట, వాటర్ ట్యాంక్ వెనుక, వినాయక నగర్, సర్క్యూట్ గెస్ట్ హౌస్ రోడ్డు, కోర్టు వెనక, కేఎల్ఎన్‌రెడ్డికాలనీ ఏరియాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల ప్రజలు సహకరించాలని కోరారు.

## ప్రతి డివిజన్‌లో అభివృద్ధి కార్యక్రమాలు

హనుమకొండ చౌరస్తా, మే 15 : వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ప్రతి డివిజన్లలో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం 10వ డివిజన్ కాపువాడ పీటీసీ పాఠశాల ఆవరణలో రూ.25 లక్షలతో అంతర్గత రోడ్డు నిర్మాణం కోసం గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీలో పర్యటించి సమస్యలను పరిశీలించారు. శిథిలావస్థలో ఉన్న పాత భవనాన్ని కూల్చివేయాలని అధికారులకు ఆదేశించారు. కార్పొరేటర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్ నాసిమ్ జాన్, డివిజన్ అధ్యక్షుడు కుమార్‌యాదవ్, నాయకులు మామిడిశెట్టి సతీశ్, పల్లం రమేష్, బొంత రామకృష్ణ పాల్గొన్నారు.

## రైతులు సస్యరక్షణ చర్యలు పాటించాలి

దామెర, మే 15 : రైతులు సస్యరక్షణ చర్యలు పాటించాలని వరంగల్ వ్యవసాయ పరిశోధనాస్థానం శాస్త్రవేత్త డాక్టర్ బీ సతీశ్ సూచించారు. మండలంలోని పులుకుర్తిలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు- పరిష్కారాలు అనే అంశంపై గురువారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పంటల్లో వచ్చే చీడపీడల నివారణకోసం తీసుకోవాల్సిన అంశాలను వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ జీ పద్మజ, ఏవో రాకేశ్, ఏఈవో రామకృష్ణ పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న పొదుపు సంఘం సభ్యులు

## కబడ్డీ క్రీడోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

భీమదేవరపల్లి, మే 15 : మండలంలోని గాంధీనగర్ గ్రామంలో ఈ నెల 23, 24, 25 తేదీల్లో జరుగనున్న ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లా స్థాయి కబడ్డీ క్రీడోత్సవాల కరత్రాలను గురువారం గ్రామంలో పొదుపు సంఘం సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడానికి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గెలుపొందిన జట్లుకు నగదు బహుమతులు అందజేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు తాళ్ళపల్లి రాజయ్య, కుమారస్వామి, ప్రసాద్, అశోక్, ప్రభాకర్, ప్రభుదాసు, సిగ చిరంజీవి, మంద మహేందర్, గ్రామస్తులు గడ్డం కనకదారి, శివ, కొక్కుల ఓదెలు పాల్గొన్నారు.